విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 01, మార్చి 2024

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే ఉప్పు శ్రీనివాస్

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి జె.రాజారెడ్డి, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి వడ్డే ఉప్పు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టర్ ఆఫీస్ దగ్గర మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1996వ సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయగా ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2009 సంవత్సరంలో మన దివం గత ముఖ్యమం త్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులను ఆదుకొనుట కొరకు ఆంధ్ర ప్రదేశ్ భవన నిర్మాణ,ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంక్షే మ బోర్డు నందు రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు నమోదు చేసుకొని సంక్షేమ కార్డులు పొంది సంక్షేమ ఫలాలు అనుభవిస్తూ ఉన్నారన్నారు. ఇప్పటి సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన అప్పటి నుండి పని చేయు ప్రదేశములలో ప్రమాదములు వలన మరణించిన లేక సహజ మరణం చెందిన లేదా ప్రమా దం వలన శాశ్వత అంగవైకల్యం లేక పాక్షికంగా అంగవై కల్యం కలిగిన కార్మికులకు వారి కుటుంబమునకు ఇచ్చే పారి తోషికములతోపాటు భార్య లేదా కుమార్తెలకు 2 కాన్పులకు ఇచ్చే పారితోషికములు కార్మికుల పిల్లలకు ఇచ్చే స్కాలర్ షిప్ ని నిలిపి వేశారన్నారు.నూతనంగా సంక్షేమ కార్డుల కొరకు అప్లై చేసుకున్న కార్మికులకు వెంటనే సంక్షేమ కార్డులు మంజూరు చేయాలని,సంక్షేమ బోర్డును సరైన గాడిలో పెట్టి సక్రమంగా నడిపించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాఫర్,శ్రీనివాసులు,పవన్ కుమార్,హరి,రోషన్ బి,సావిత్రి,భవాని,తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో గడ్డి దగ్ధం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం ధర్మపురి గ్రామంలో గురువారం నేసి సూరి, హరినాథ్ రెడ్డి అనే రైతులకు సంబంధించిన పశువుల గడ్డి అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న ఉరవకొండ అగ్నిమాపక శాఖ అధికారులు హుటాహుటిన గ్రామానికి వెళ్లి మంటలను అదుపు చేశారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పొగ తాగి పారి వేయడం వల్ల జరిగిందా లేక ఎవరైనా కావాలని పశువుల గడ్డికి నిప్పు పెట్టారా అని తెలియాల్సి ఉంది.

మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండల కేంద్రమైన బొమ్మనహాళ్లోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో నేడు శుక్రవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు తెలిపారు. గురువారం అయిన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బొమ్మనహాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరిక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జూనియర్ కళాశాల, విధ్యార్థులతోపాటు కేజీబివి విధ్యార్థులు కలసి ప్రథమ సంవత్సర విధ్యార్థులు 287మంది ద్వితీయ సంవత్సర విధ్యార్థులు 144మంది పరిక్ష రాస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతుందని విధ్యార్థులు ఉదయం 8:30గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ ఆంజనేయులు తెలిపారు.

రోడ్డు ప్రమాద బాధితురాలికి ఎమ్మెల్యే అండ

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని హంపాపురం గ్రామానికి చెందిన గ్రామ వాలంటీరు ఈడిగ కల్యాణి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తలకు తీవ్రగాయాలు కావడంతో బెంగళూరులోని సెయింట్ జాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. వాలంటీరుగా విశిష్ట సేవలు అందించిన కల్యాణికి ఇటీవలే ప్రభుత్వం సేవావజ్ర అవార్డు ప్రకటించడంతో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంది. అయితే ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఇలాంటి వాలంటీరు చావు బతుకుల మధ్య ఉందని తెలుసుకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వెంటనే స్పందించి స్వయంగా సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి కల్యాణి చికిత్స కోసం రూ.5 లక్షలను ప్రభుత్వం మంజూరు చేయించారు. ఎమ్మెల్యే సుహృద్భావానికి పలువురు అభినందిస్తున్నారు.

ఏపీ జట్టు అత్యుత్తమ ప్రతిభ

విశాలాంధ్ర - రాప్తాడు : గత నెల 21 నుండి 25 వరకు బీహార్ లోని పాట్నా లో జరిగిన 25 రాష్ట్రాలు పాల్గొన్న జాతీయ జూనియర్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ఏపీ పురుషుల జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం సాధించిందని సాఫ్టబాల్ అసోసియేషన్ ఏపీ సీ.ఈ.ఓ సి.వెంకటేశులు గురువారం తెలిపారు. గత మూడేళ్ళుగా ఈ జాతీయ జూనియర్ పోటీలలో రెండుసార్లు ప్రథమ స్థానం సాధించిందని ఈ ఏడాది తృతీయ స్థానం సాధించి సాఫ్ట్బాల్ క్రీడలో ఏపీ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు. సాఫ్ట్బాల్ క్రీడలో విశేషంగా రాణిస్తున్న ఉత్తరాది రాష్ట్రాలకు దీటుగా ఏపీ వారి సరసన నిలబడి విజయాలు సాధిస్తోందని ఇది ఏపీకే గర్వకారణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, శాప్, జాతీయ సాఫ్ట్బాల్ అసోసియేషన్ తోపాటు ఆర్.డి. టి సహకారంతో ఈ విజయాలు సాధిస్తున్నామన్నారు. జాతీయ సాఫ్ట్బాల్ సీఈవో ప్రవీణ్ అనోకర్, అధ్యక్షుడు ఎల్ ఆర్ మౌర్య, ట్రెజరర్ శ్రీకాంత్ తోరాట్ చేతుల మీదుగా ఏపీ పురుషుల జట్టు కు కప్ తో పాటు మెడల్ ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అసోసియేషన్ కార్యదర్శి నాగేంద్ర, ఏపీ పురుషుల జట్టు కోచ్ లు మహేష్, సింహాద్రి, బద్రి, సాయి పాల్గొన్నారు.

బ్యాంకులో నిబంధనలు అందరికీ వర్తింపచేయాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ కోఆపరేటివ్ టౌన్ బ్యాంకులో ఖాతా దారులు అందరికీ ఒకే విధంగా నిబంధనలు వర్తించే విధంగా పనిచేయాలని పాలకవర్గ సభ్యులను అధికారులను గురువారం ఖాతాదారులు నిలదీశారు. గురువారం బ్యాంకులో కొంతమంది ఖాతాదారులు,రుణాలు తీసుకున్న వారు మాట్లాడుతూ బ్యాంకులో రుణాలు తీసుకున్న కొంతమంది పలుకుబడి కలిగిన నాయకులకు వడ్డీ తగ్గింపులోనూ వన్ టైం సెటిల్మెంట్ లోను మినహాయింపులుస్తూ సామాన్యులు తీసుకున్న రుణాలు సంబంధించి వడ్డీ తగ్గింపులోనూ వన్ టైం సెటిల్మెంట్ లో నిబంధనలు అంటూ వడ్డీ తగ్గించుకోకుండా వన్ టైం సెటిల్మెంట్ లో కూడా మినహాయింపు ఇవ్వకుండా డబ్బు చెల్లించాలని ఒత్తిడి తీసుకురావడం ఎంతవరకు న్యాయమని కొంతమంది రుణాలు తీసుకున్న ఖాతాదారులు పేర్కొన్నారు. ఇప్పటికైనా బ్యాంక్ అధికారులు రుణాల తీసుకున్న వారందరికీ ఒకే విధంగా మినహాయింపులు ఇవ్వాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఈవో ఎర్రిస్వామికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-యాడికి : యాడికి పంచాయతీ అధికారి ఎర్రి స్వామి బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు. ద్విచక్ర వాహనంపై ఈవో ఉరవకొండ నుండి అనంతపురం వైపు వెళుతుండగా ప్రమాదవశాత్తూ ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడి చేతులు, తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే వాహనంలో అనంతపురం లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అయితే పరిస్థితి విషమంగా మారడంతో బెంగళూరుకు తీసుకు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు.

చిన్నారులకు ఉచిత కంటి పరీక్ష

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి త్వరిత చికిత్స కేంద్రము నందు రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా కార్యక్రమ జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో 15 మంది చిన్నారులకు ఉచిత కంటి పరీక్ష నిర్వహిస్తున్న వారు పేర్కొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పుష్పగిరి కంటి ఆసుత్రి కడప వారి సహకారంతో బరువు తక్కువగా పుట్టిన,నెలలు నిండక పుట్టిన పిల్లలు, మరియు గుండె లోపం,రక్తహీనత ఇతర వ్యాధులతో బాధపడుతున్న పిల్లలను సమీకరించడం జరిగిందన్నారు. వారికి కంటి రెటీనా పరీక్షలను 'రెడ్ కామ్' అనే పరికరంతో స్క్రీన్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో 20 మంది పిల్లలను పరీక్షించగా,అందులో 15 మంది పిల్లలకు సమస్య ఉన్నట్టు గుర్తించారు. వీరిని మరల రెండు వారాల తర్వాత పరీక్షించి రెటీనా మెచ్యూరిటీ పొందకపోతే వీరికి ఉచితంగా చికిత్స చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డా. శ్రీవిద్య, కంటి పరీక్షా నిపుణురాలు జ్ఞాన ప్రసన్న, మేనేజర్ రజిత, స్టాఫ్ నర్స్ దివ్య,మౌనిక పాల్గొన్నారు.

జగనన్న కాలనీలు.. పేదల పాలిట శాపాలు

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్ : జగనన్న కాలనీలు నిరు పేదల పాలిట శాపాలుగా మారాయని, నాసిరకం ఇళ్లను నిర్మించి పేదల జీవితాలతో వైసీపీ నాయకులు ఆటలాడుతున్నారని రాయదుర్గం టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. గురువారం ఉదయం ఆయన పట్టణంలోని 32వ వార్డు, మల్లాపురం లే అవుట్ లో గృహప్రవేశానికి ముందే కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. అక్కడే విలేకర్లతో మాట్లాడారు. మల్లాపురం లే అవుటులోని జగనన్న కాలనీలో నాసిరకంగా ఇటు నిర్మించడం వల్లే గురువారం గృహ ప్రవేశం జరగాల్సిన ఇంటి పైకప్పు కూలిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హేమ జ్యోతి అనే మహిళకు పీఎంఏవై పథకం కింద పక్కా ఇల్లు మంజూరైందన్నారు. ప్రభుత్వమిచ్చే రూ. లక్షా80వేలకు తోడు ఆమె కుట్టు మిషను ద్వారా సంపాదించిన రూ.లక్షా 30వేలు కలిపి వైసీపీ 30వ వార్డు కౌన్సిలర్ భర్త గోరంట్ల సత్యనారాయణకు ఇచ్చిందన్నారు. సదరు సొమ్ముతో అతను లబ్దిదారుకు ఇల్లు కట్టించాడన్నారు. ఆమె భర్తకు అంగ వైకల్యం ఉండటం వల్ల హేమజ్యోతి సంపాదనపైనే ఆమె కుటుంబం గడుస్తోందన్నారు. వైసిపి నాయకుడు గోరంట్ల సత్తి నాసిరకంగా ఇంటిని నిర్మించాడన్నారు.అది ప్రవేశానికి ముందే కూలడం కాంట్రాక్టరు స్వార్థానికి సాక్ష్యంగా నిలుస్తోందన్నారు. కేంద్రప్రభుత్వం నిధులతో పేదల ఇళ్లను నాసిరకంతో నిర్మిస్తున్న వైసిపి నాయకులను ఏమనాలో అర్థం కావడం లేదన్నారు. కొత్త ఇంటిలో చేరాలన్న సదరు మహిళ ఆశను వైసిపి నాయకుడు నీరు గార్చారని ఆయన మండిపడ్డారు. తెలుగు దేశం ప్రభుత్వంలో కేంద్రం రూ.1.50 లక్షలు రాయితీ ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు సమకూర్చేదన్నారు.చంద్రబాబు సర్కార్ రెండు సెంట్ల స్థలంలో అన్ని రకాల సదుపాయాలతో పక్కా ఇండ్లను నిర్మించిందన్నారు. నేడు వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో పిచ్చి ప్రచారాలు చేస్తూ నాసిరకం ఇళ్లను నిర్మిస్తోందన్నారు. వైసిపి నాయకులు ధన దాహానికి కూలిపోతున్న జగనన్న ఇళ్లే ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. సదరు వైసీపీ నాయకుడు పట్టణంలో దాదాపుగా వందకు పైగా ఇళ్లను నిర్మిస్తున్నాడని, వాటిపై విచారణ జరిపిస్తామని తెలిపారు.నాసిరకంగా నిర్మిస్తున్న జగనన్న ఇళ్లపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు,జనసేన కరేగౌడ మంజునాథ, వార్డు ఇంఛార్జి రావుత్ రాజశేకర్, బిసి సెల్ పూజారి తిప్పయ్య, భలే శంకర్,డాక్టర్ ఛన్నవీర,నాయకులతిప్పేస్వామి,పూజారిశివ, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత పరిశీలించకుండానే...బిల్లు మంజూరు

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని ఊరుచింతల గ్రామపంచాయతీలో పంచాయతీ సాధారణ నిధుల ద్వారా టీడీపీ నాయకుడు దాదాపు 7 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేశారు. ఈ సిమెంటు రోడ్డుకు అధికా రులు నాణ్యత పరిమాణాలు,పరిశీలన చేయకుండానే ముడుపులు తీసుకొని బిల్లు మంజూరు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇలా లక్షల రూపా యలతో కూడిన ప్రజా ధనం వృధా అయితే ఎవరు దీనికి బాధ్యత వహిస్తారని అధికారుల, కాంట్రాక్టరా అని ఆరోపణ వినిపిస్తు న్నాయి. ఈ విషయంపై పంచా యతీ కార్యదర్శిని వివరణ కోరగా పంచాయతీ తరపున సిమెంట్ రోడ్డు నిర్మాణం కొరకు పంచాయతీ తీర్మానం చేసి పంచాయతీ రాజ్ ఏఈకి పంపించామన్నారు. ఏఈ సిమెంట్ రోడ్ నిర్మాణం పూర్తయిన తర్వాత ఏం. బుక్ మంజూరు చేస్తే తాము బిల్లు మంజూరు చేస్తాము.కానీ వాటి నాణ్యత ప్రమాణాలు పరిశీలన ఇంజనీర్లదే,తాము ఎలాంటి ముడుపులు తీసుకో లేదని, అవి ఆరోపణలు మాత్రమే అని చెప్పారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ మండల ఏఈ లక్ష్మీదేవిని వివరణ కోరగా సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిగింది వాస్తవమే,కానీ సిమెంట్ రోడ్డు దాదాపు 15 రోజులు క్యూరింగ్ అయిన తర్వాత తామే నాణ్యత ప్రమాణాలు పరిశీలించి కాంట్రాక్టర్కు బిల్లు మంజూరు చేస్తామని, తాము ఎలాంటి ముడుపులు తీసుకోలేదని, అవి ఆరోపణలు మాత్రమేనని వివరణ ఇచ్చారు.

ఉద్యోగ ఉపాధ్యాయులు ఆందోళన

విశాలాంధ్ర - ఉరవకొండ : అపరిస్కృతంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీటీఎఫ్ యూనియన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు గురువారం ఉరవకొండ తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఉరవకొండ, వజ్రకరూరు విడపనకల్లు మండలానికి చెందిన ఏపీటీఎఫ్ కార్యకర్తలు ఎన్జీవో సంఘం తో పాటు పెన్షనర్స్ అసోసియేషన్ పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ అపరిస్కృత సమస్యలైనా 11వ పిఆర్సి బకాయిలు, 12వ పిఆర్సి అమలు, ఐ ఆర్ 30% ప్రకటించాలని, 117 జీవో రద్దు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని, ఉద్యోగులపై ఉన్న కేసులన్నీ ఎత్తివేయాలని, పెన్షనర్స్కు అడిషనల్ క్వాంటం ప్రకటించాలని,వివిధ డిమాండ్ల తో ర్యాలీతో వెళ్లి తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ టీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బి.హనుమప్ప, ఉరవకొండ మండల శాఖ అధ్యక్షులు పాండురంగ, విడపనకల్ ప్రధాన కార్యదర్శి తలారి నరసింహులు,ఉరవకొండ పూర్వ ప్రధాన కార్యదర్శి దాదాకలందర్, వజ్రకరూర్ పూర్వ అధ్యక్షులు ఇమామ్ సాహెబ్, అదేవిధంగా ఎన్జీవో నాయకులు పెన్షనర్ అసోసియేషన్ నాయకులు కిష్టప్ప, శ్రీనివాసులు, మారుతి ప్రసాద్,మాసినేని భాస్కర్,అంజలి, కుమార్ రెడ్డి, శ్రీమతి కావేరి,రిటైర్డ్ హెచ్ ఎమ్ నారాయణ,ఏపీటీఎఫ్ నాయకులు వాల్మీకి భాస్కర్, భూమా రామాంజనేయులు,నాగేంద్ర, ఆదినారాయణ,శర్మ సాహెబ్, శేఖర్ కరకముక్కల నరసింహులు, వైబి చౌదరి,యుగంధర్,రహంతుల్లా, సీఆర్పీలు రామాంజనేయులు, గంగన్న, మండల జేఏసీ నాయకులు వశికేరి మహేష్, రిటైర్డ్ ఏఎస్ఐ శ్రీరాములు, గులెప్ప ఈ ఆందోళన, నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలకు దిక్సూచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - రాప్తాడు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటే స్వేచ్ఛా సాతంత్ర్యాలకు దిక్సూచి అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్రెడ్డి అన్నారు. గురువారం కనగానపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఆయనమాట్లాడుతూ అంబేద్కర్ ఒక కులానికి, మతానికి, జాతికి కాకుండా సమస్త మానవా ళికి సంబంధించిన వ్యక్తి అన్నారు.ఆయన రచించిన రాజ్యాంగం అమలు చేయడం ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కల్గిన దేశంగా మనం కీర్తించబడుతున్నామన్నారు. అలాంటి మహానుభావుడిని కొందరికి మాత్రమే పరిమితం చేయడం మహాపాపమన్నారు. అంబేద్కర్ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఈరోజు మన రాష్ట్రంలో అమలవుతోందని... జగన్ సీఎం అయిన తర్వాత తీసుకొచ్చిన వాలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామస్వరాజ్యం అమలవుతోందన్నారు.ప్రేమ,మంచితనంతో అందరినీ అక్కున చేర్చుకుని రాప్తాడు నియోజకవర్గాన్ని పూర్తిగా మార్చేశామన్నారు. అంబేద్కర్ ఆలోచనల్లోని సమానత్వాన్ని సీఎం జగన్ ల్ తీసుకొచ్చారని ఈ క్రమంలోనే ఎస్సి,ఎస్టి,బిసి,మైనార్టిల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. చంద్రబాబు పెత్తందారి విధానా లను అమలు చేస్తూ పేదల సొమ్మును పెద్దలకు పంచాడన్నారు. మేలు చేసిన జగనన్న వెంట నడిచేందుకు మీరంతా సిద్ధమా..? మరో 40 రోజులు కష్టపడితే ఆ తర్వాత టీడీపీ అడ్రస్ ఉండదన్నారు. పవన్ కళ్యాణ్ను ఎవరూ లీడర్ అనుకోవడం లేదని... ప్యాకేజీ ముట్టగానే జగన్ను తిడతాడన్నారు. మీ తోపుదుర్తి ప్రకాష్రెడ్డి ఎంతోమంది బీసీల అభివృద్ధికి పాటుపడ్డాడు. వైఎస్ జగన్మోహన్రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

హాస్టల్ స్థలాన్ని అడంగల్ లో నమోదు చేయాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలో ఉన్న శ్రీ గాంధీ హరిజన హాస్టల్ స్థలానికి సంబంధించి తప్పులను సవరించి అడంగల్ లో నమోదు చేయాలని మార్చి రెండవ వారంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హరిజన హాస్టల్ స్థలం పరిరక్షణ సమితి నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక హరిజన హాస్టల్ ప్రాంగణంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా పరిరక్షణ నాయకులు మాట్లాడుతూ హరిజన హాస్టల్ కు సంబంధించిన అన్యాక్రాంతం కాకుండా ఉండాలని దానిని ప్రభుత్వ అడంగల్లో నమోదు చేయాలని అనేకసార్లు ఆర్డీవో కు,జాయింట్ కలెక్టర్ కూడా విజ్ఞప్తి చేశామని అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు మార్చి రెండవ వారంలో సమస్యను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు వంట వార్పు కార్యక్రమాలతో నిరసన తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హరిజనులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిరక్షణ సమితి నాయకులు పాలతూరు ఆనంద్ రాజు, శంకరయ్య,చంద్రశేఖర్, మీనుగ గోపాల్,రామాంజనేయులు, రాజేష్ ఆంజనేయులు, ఎల్లన్న తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని వినతి

విశాలాంధ్ర-తాడిపత్రి : రాబోవు ఎన్నికల లో సిపిఐ తరఫున సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ అనే తనను తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యుని అభ్యర్థిగా అవకాశం కల్పించాలని గురువారము సిపిఐ జిల్లా కార్యదర్శి టీ.జాఫర్,జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టౌన్ సమితి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై అధికార పార్టీ, ప్రతిపక్షాల పార్టీలకు దీటుగా సిపిఐ పార్టీ తరపున అనేక ఉద్యమాలు చేపట్టా మన్నారు. పోరాటాల ఫలితంగా సిపిఐకి ప్రజల్లో ప్రత్యేకమైన గుర్తింపు పార్టీపై గౌరవం పెరిగినది అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో ఇంత రాజకీయ ఒత్తిడిలోనైన మున్సిపల్ కౌన్సిలర్ గా 11వ వార్డుకు పోటీ చేయగా అతి తక్కువ మెజారిటీ 23 ఓట్ల తేడాతో ఓడిపోయామన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ కు సిపిఐ పార్టీ తరఫున తాడిపత్రి నియోజవర్గ శాసనసభ స్థానానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని పట్టణ సమితి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ శ్రీరాములు, నాగేంద్ర, రజక వృత్తిదారుల సమైక్య సంఘం పట్టణ కార్యదర్శి సాలవేముల సూరి శ్రీనివాసులు గౌడు ఉన్నారు.

సెల్ టవర్ ఏర్పాటుపై అభ్యంతరం

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో సెల్ టవర్ను ఏర్పాటు చేస్తుండడం పై స్థానికులు అభ్యంతరం తెలుపుతూ గురువారం ఆనంద్ బాబు ఆచారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్ టవర్ నిర్మాణానికి దగ్గరలో సాయి తేజ పబ్లిక్ స్కూల్ ఉందని,చిన్న పిల్లలు చదువుకునే స్కూలుకు,నివాస ప్రాంతాలకు అతి దగ్గరగా ఈ సెల్ టవర్ నిర్మాణం ఎలా చేపడుతారని దీనికి అధికారులు ఎలా అనుమతులు మంజూరు చేశారని, నిర్మాణం పనులు నిలుపుదల చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బండారు బాలకృష్ణ, బండారు హరికృష్ణ, బద్దెల విశ్వనాథ్, బద్దెల విజయ్ కుమార్, దబ్బా ఈశ్వరయ్య,వడ్డి నాగరాజు, ఈ.నారాయణస్వామి,హాజీవలి,షావలి,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

విశాలాంధ్ర - రాప్తాడు : మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బిసి బాలికల పాఠశాలలో 2024-2025 సంవత్సరానికి గాను ఐదవ తరగతి స్టేట్ సిలబస్ బి సి,ఎస్ సి, ఎస్ టి, ఈ బీసీ విద్యార్థుల ప్రవేశానికి నేటి నుంచి ఆన్లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయని నసనకోట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అమీనాబేగం తెలిపారు. ఆమె మాట్లాడుతూ నేడు ప్రభుత్వ గురుకుల పాఠశాలలు కార్పొరేట్కు దీటుగా ఉన్నాయని.. కార్పొరేట్ స్థాయిలో స్టడీ అవర్స్ తో కూడిన ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఐదవ తరగతిలో చేరేందుకు అర్హత.... 2024-2025 ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో నాల్గవ తరగతి చదివి ఉండాలి.ఎస్సి, ఎస్టీ విద్యార్థులు 1-09-2011 నుంచి 31-08-2015 మధ్య జన్మించి ఉండాలి, అలాగే బిసి, ఓసి అభ్యర్థులు 01-09-2013 నుంచి 31-08-2015 తేదీల మధ్య జన్మించి ఉండాలని ఆమె తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తును నేటి నుంచి 31.03.2024 వరకు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ అమీనా బేగం తెలిపారు. పూర్తి వివరాలకు నసనకోట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని తెలిపారు.

జనసేనలో కుటుంబాల చేరిక

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్ద పప్పూరు మండలంలోని ధర్మాపురం గ్రామంలో మస్తాన్ వలీ, సోమశేఖర నాయుడు, దబ్బర రమణ, నగేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నియోజక వర్గ ఇంచార్జి కదిరి శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ వల్ల ఆకర్షితులు అయ్యి అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ మీద నమ్మకంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపు తారని భావించి జనసేన పార్టీలో చేరామన్నారు. కదిరి శ్రీకాంత్ రెడ్డి పార్టీ సిద్ధాంతాలను, జరగబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి అయిన జెసి. అస్మిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనపర్టీ పట్టణ అధ్యక్షుడు కుందుర్తి నరసింహాచారి,తాడిపత్రి మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్,పెద్ద పప్పూరు అధ్యక్షుడు భైపి రెడ్డి, సుదర్శన్,కొండా శివ,యువరాజు,నడిగడ్డ హేమంత్,సమీర్,చుట్టా శివకృష్ణ,కమలాకర్,రాజు,నరసింహా, రంగనాయకులు, శివప్రసాద్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో.... ప్రస్తుత పథకాలు కొనసాగిస్తాం

విశాలాంధ్ర - రాప్తాడు : సూపర్ సిక్స్ పథకాలతో పాటు ప్రస్తుత పథకాలు కొనసాగిస్తామని టీడీపీ నాయకులు అన్నారు. రామగిరి మండలం పోలేపల్లి, రామగిరి పంచాయతీల్లో గురువారం మండల నాయకులు క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ బూత్ కన్వీనర్లు, సాధికార సారథులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు కూడా ఉంటాయని ప్రజలకు భరోసా ఇస్తూ ప్రతి కుటుంబానికి తెలియజేయాలని,వచ్చే 40 రోజులు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ శివకుమార్, మండల కన్వీనర్ సుధాకర్, సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు, పరంధామయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ నాయుడు, మాదాపురం శంకర, ధర్మవరపు రమేష్, వేణుగోపాల్ యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 01, మార్చి 2024

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర - తలుపుల : బుద్ధా హెల్త్ యోగ ఫౌండేషన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న టీచర్ల పెండింగ్ బకాయిలు వెంటనే చెలించాలని శ్రీసత్య సాయి జిల్లా ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి బిల్లు కుళ్లాయప్ప డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధా హెల్త్ యోగ ఫౌండేషన్ 2022లో సయ్యద్ వలి అనే వ్యక్తి స్థాపించాడు అలానే వాటికి విద్యాకమిషనర్ చేత ఒక జీవో తీసుకువచ్చి దాదాపు 1700 మంది మెరిట్ ద్వారా ఎంపిక చేసుకొని నెలకు 35వేల రూపాయలు ఇస్తామని చెప్పి టీచర్లను నియమించడం తిరిగింది కానీ చెలించకుండా వాయిదావేస్తూ గట్టిగ అడిగితె ఉంటె ఉండొచ్చు పోతే పోవచ్చు ఉద్యోగం నుండి అని ఆ సంస్థ చెప్పడం విడ్డురం. ఇప్పటికైనాఆ టీచర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని,ఆ ఫౌండేషన్ స్థాపించిన సయ్యద్ వలీ కి వాటికి పర్మిషన్ ఇచ్చి ఆ ఫౌండేషన్ కి సహకరిస్తున్న ప్రభుత్వానికి అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా సమితి నుంచి హెచ్చరించడం జరిగింది. తలుపుల మండల కేంద్రంలో స్థానిక మాజీ ఏఐవైఎఫ్ నాయకులు ఎల్‌వి.రమణ,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అశోక్, కృష్ణసాయి,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తండాలలో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - పుట్టపర్తి : జిల్లాలోని వివిధ గిరిజన తండాలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి అని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మిని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బంజారా సేవా సంఘంవచ్చిన వినతులపైసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన తండా ప్రజలు ఎక్కువగా ఉన్నారు. క్షేత్రస్థాయిలో గిరిజన సంక్షేమ అధికారి వివిధ మండలాలలో తిరిగి వారికి అవసరం ఉన్న మౌలిక వసతులను గుర్తించి వారి సంక్షేమ అభివృద్ధికి సంబంధిత శాఖ అధికారుల అనుమ తితో కార్యాచరణ ప్రణాళికలు తయారుచేయాలని గిరిజన సంక్షేమ అధికారిని ఆదేశించారు. జిల్లాలోని గిరిజన తా0డాలలో నివసిస్తున్న ఎస్టి కుటుంబాలకు సురక్షితమైన తాగునీరు అందించాలని, అలాగే జే జే యం కింద పనులు పూర్తి చేసి అందరికీ కుళాయి కనెక్షన్లు త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు.చంద్ర నాయక్ తండ,మడుగుతాండ, గొల్లపల్లి తాండ, నాగినేని చెరువు తాండ, నల్లగుట్ట తండా, వారి పల్లి తండా.పి డబ్ల్యూ ఎస్ స్కీమ్ ద్వారా త్రాగునీరు త్వరితగతిన పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ గిరిజనుల కాలనీలలో పనులు చేపట్టేందుకు ఎస్టి గ్రాంట్ కింద వివిధ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అందుకు,జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకుని పోయి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, జిల్లాలోని తండాలలో 72 సిసి రోడ్ల నిర్మాణం పనులు వే గవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కదిరి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం ఆదేశించిన జీవో ప్రకారమే బంజర భవన్, లేక గిరిజను భవన్ నిర్మాణాలకు స్థల సేకరణ కార్యక్రమం చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి గిరిజనుడుకు సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు చేపట్టడం జరుగుతూ ఉందని తెలిపారు.గిరిజన తాండాలలో విద్యుత్ సమస్యను అధిగమించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు,అఖిల భారత బంజారా సంగం జనరల్ సెక్రటరీ చక్రి నాయక్, డిస్టిక్ సెక్రెటరీ కాలి నాయక్, అదనపు సెక్రెటరీ రంగనాథ నాయక్, ధర్మారం ఆర్డీవో వెంకటశివసాయి రెడ్డి,హౌసింగ్ పిడి వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కూలీలతో వెళుతున్న కారు బోల్తా ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - గోరంట్ల : కూలీల తో వెళుతున్న కారు బోల్తా పడిన సంఘటనలో ముగ్గురు కూలీలు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది.క్షతగాత్రుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలంలోని గౌని వారి పల్లి పంచాయతీ సీనపల్లి గ్రామానికి చెందిన కూలీలు మండలంలోని చింతలపల్లి కాలేకుంట్ల పల్లి గ్రామాల వద్ద సాగు చేస్తున్న టమోటా పంటల తోటలో పనిచేయదానికి వెళుతుండగా గురువారం ఉదయం పూలీలతో వెళుతున్న కారు బోల్తా పడటంతో సీనపల్లి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ (32) మరియు సుశీలమ్మ కళావతమ్మ అను ముగ్గురు గాయపడ్డారు, డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు, అయితే విష్ణువర్ధన్ తలకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరు నిమ్ హాన్స్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు, సుశీలమ్మ కలమ్మ తో పాటు డ్రైవర్ ను 108 వాహనంలో మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎంపీగా గెలిపించండి

విశాలాంధ్ర - కొత్తచెరువు : హిందూపురం పార్లమెంట్ వైసిపి ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థి బోయ శాంతమ్మ తెలిపారు. కొత్త చెరువులో గురువారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ నాయకులు,కార్యకర్తలు కలిసి తన గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.అనంతరం మార్కెట్ యాల్లో వైసీపీ నాయకుడు నారాయణస్వామి కూతురు శుభకార్యములో పాల్గొని ఆశీర్వదించారు. ఎంపీ అభ్యర్థిని ఎంపీపీ గాయత్రి, వైసిపి నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రెడ్డప్ప రెడ్డి, వాల్మీకి శంకర్, మన్నేరి ప్రసాదు,పెద్దన్న,మటన్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు,ఆర్థిక అక్షరాస్యత పై క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - కదిరి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు,ఆర్థిక అక్షరాస్యత పై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలో 174 మంది విద్యార్థులు డిజిటల్ బ్యాంకింగ్,బ్యాంకు లావాదేవీలు, సైబర్ నేరాలపై అవగాహనతో కూడిన ప్రశ్నలతో నిర్వహించారు.ఆర్ బి ఐ (2016) నుండి ప్రతి సంవ్సరము ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణ కుమార్, కెనరా బ్యాంక్ మేనేజర్ మధుసూదన్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ స్మిత చేతుల మీదుగా మొదటి బహుమతి 4000, రెండవ బహుమతి 3000, మూడవ బహుమతి 2000,మిగిలిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో వీర నాగప్ప, శంకర, మునిరాజు, అధ్యాపకులు డాక్టర్ శంకర,సుబ్రహ్మణ్యం,సుధాకర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - కొత్తచెరువు : మండల పరిధిలోని వేములేటి పల్లి గ్రామంలో గ్రామస్తులు దాతల సలహారంతో ఆంజనేయ స్వామి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. ఈ ఆలయ ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దాతలు గ్రామస్తులు సహకారంతో అద్భుతంగా నూతన ఆలయాన్ని నిర్మించారు అన్నారు వారిని ఆయన అభినందించారు. ఈ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా 50 వేల రూపాయలను విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలికి శ్రీనివాసులు, టిడిపి నాయకులు శివ, లక్ష్మీనారాయణ, బోయ రాజు, శ్రీరాములు ,సత్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు అందుకున్న షిరిడి సాయిబాబా

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు సాయి నగర్లో గల శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా అర్చకులు బాబాకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు సూర్యప్రకాష్ మాట్లాడుతూ ప్రస్తుతం బాబా ఆలయంలో నిత్యం పూజలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం లో 150 మందికి పంపిణీ చేస్తున్నామని, కేవలం గురువారం రోజున 300 మంది అనాథలకు పేద వాళ్లకు అన్నదాన కార్యక్రమాన్ని దాతల ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. బాబాను వివిధ పూలమాలలతో, వివిధ ఆభరణాలతో అలంకరించిన వైనం భక్తాతులను విశేషంగా ఆకట్టుకుంది. కమిటీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు నాంది పలుకుతున్నామని తెలిపారు. పేదలకు ఆర్థిక సహాయం అందించుట, పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించుట లాంటి పలు కార్యక్రమాలలో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అందులకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధికి, పలు కార్యక్రమాలకు దాతల సహాయ సహకారాలు ఎంతో అవసరమని వారు తెలిపారు. ఆలయానికి ఎవరైనా విరాళాలు అందించాల్సి ఉంటే నేరుగా ఆలయ కార్యాలయమునకు సంప్రదించాలని తెలిపారు. దాతల సహాయ సహకారములతోనే ప్రతి సంవత్సరము ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రతి దాతకు తాము కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు.

పట్టణాభివృద్ధికి నా వంతు కృషి

నూతన మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణ అభివృద్ధికి తన వంతుగా తప్పకుండా కృషి చేసి అభివృద్ధికి బాట వేస్తానని నూతన పురపాలక కమిషనర్ రాముకుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం ఉదయం కౌన్సిలర్లతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని పలు సమస్యలను కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ కా చర్ల లక్ష్మి, కమిషనర్ దృష్టికితీసుకుని వచ్చారు. పట్టణంలో వీధి దీపాలు లేకుండా ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి కౌన్సిల్ కు ఈ సమస్యను తెచ్చినా కూడా పరిష్కారం కావటం లేదని కౌన్సిలర్లు తెలిపారు. స్పందించిన చైర్మన్ ప్రతి సచివాలయానికి 10 ట్యూబ్ లైట్లు ఇస్తామని అవసరమైన వారు ఆ ట్యూబ్ లైట్లు వాడుకోవాలని తెలిపారు. అదేవిధంగా వార్డుల్లో కాలువలు శుభ్రత తూతూ మంత్రంగా జరుగుతోందని,పూర్తి దశలో జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని,అప్పుడే మాకు ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని కౌన్సిలర్లు తెలిపారు.తొలుత నూతనంగా బదిలీ అయి వచ్చిన మున్సిపల్ కమిషనర్ రాముకుమార్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులకు వారు పరిచయాన్ని చేసుకున్నారు. పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లు తమ సహాయ సహకారాలు అందించాలని,తద్వారా తాను వివిధ విభాగాలకు సంబంధించిన అధికారులను పనుల సమస్యలను పరిష్కరించుటలో నిరంతరం శ్రమ చేసేందుకు పాటువడతారని తెలిపారు. అదేవిధంగా బరేట్ గ్రౌండ్లో ఇప్పటికే కొరతగా ఉందని, ఈ సమావేశంలోనైనా ఓ నిర్ణయం తీసుకొని స్థలాన్ని వేగవంతంగా కేటాయించాలని తెలిపారు. పట్టణాలలో ఉన్న సమస్యలను కౌన్సిలర్లుగా తాము అధికారుల దృష్టికి తెస్తున్న కూడా పరిష్కారం కావడం లేదని, సీరియస్ గా సమస్యలను పరిష్కరించుటలో అధికారులు మరింత చొరువ చూపాలని కౌన్సిలర్లు చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చారు. అదేవిధంగా ప్రస్తుతం ఎండాకాలం ఉన్నందున వార్డుల్లో నీటి కొరత లేకుండా చేయాలని, విద్యుత్ సమస్యల పట్ల నీటికి అంతరాయం కాకూడదని తెలిపారు. ప్రజా సమస్యలు ఏవైనా ఉన్నాయెడల కమిషనర్ గా నా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించే దిశలో తాను ఎల్లప్పుడూ ఉంటానని కమిషనర్ తెలిపారు. తదుపరి అజెండాలోని 32 అంశాలపై కౌన్సిలర్లు తమ ఆమోదాన్ని తెలిపారు. ప్రతి వార్డులోనూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నమోదు చేసుకునే పద్ధతికి వార్డు కౌన్సిలర్లు తమ సహాయ సహకారాలు అందించి, వచ్చే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు నమోదు ఉండేలా చూడాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారి నియమ నిబంధనలు అందరూ పాటించేలా సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ ఆనంద్ కుమార్, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ- సత్యనారాయణ, డిఇలు ప్రకాష్ ,వీరేష్, ఏఈలు కళావతి, ప్రతాప్, టిపిఆర్ఓ సుబ్బరాయుడు, మెప్మా వెంకటేశులు, డిఈ .వన్నూరప్ప, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి మొక్కల సాగు

విశాలాంధ్ర -గుడిబండ:గుడిబండ మండలం పరిధిలోని మందలపల్లి గ్రామంలో గంజాయి సాగు కలకలం రేపింది. మందలపల్లి గ్రామానికి చెందిన ఈడిగ చిన్న నరసప్ప కుమారుడు హనుమంతరాయప్ప అనే వ్యక్తి పొలంలో సాగు చేసిన గంజాయి మొక్కలను గుడిబండ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ముని ప్రతాప్ మాట్లాడుతూ మందలపల్లి గ్రామంలో చిన్న నరసప్ప కుమారుడు హనుమంతరాయప్ప తన పొలంలో వక్క చెట్లు మిరప చెట్లు మధ్యలో 13 గంజాయి మొక్కలు రహస్యంగా సాగు చేశాడని సమాచారంతో మడకశిర సిఐ రాజ్ కుమార్, సెబ్ సీఐ ధీరజ్ రెడ్డి, వ్యవసాయ అధికారి వీరనరేష్ ఆధ్వర్యంలో హనుమంతరాయప్ప పొలంలో తనిఖీ నిర్వహించగా 1కెజి.650గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర -ధర్మవరం :ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఉపాధ్యక్షుడు సానే రవీంద్రారెడ్డి, ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం కనపరుస్తుందని,అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ ను రద్దుచేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు. జిపిఎస్‌లు ప్రవేశపెట్టి ఉపాధ్యాయ ఉద్యోగులను మరోసారి ప్రభుత్వం మోసగించిందని ప్రభుత్వం పై మండిపడ్డారు. వైయస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు కాలం పూర్తి అయినప్పటికీ నేటికీ ఉపాధ్యాయ ఉద్యోగులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించకపోగా కొత్త సమస్యలను సృష్టిస్తోందని 11వ పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని, 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లు తక్షణమే విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని తిరిగి పునరుద్ధించాలని తెలిపారు. టీచర్ల నియామకంలో మళ్లీ ప్రవేశపెట్టిన విధానములు రద్దుచేసి రెగ్యులర్ స్కేల్లో వారిని నియమించాలని డిమాండ్ చేశారు.మా సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాల పోరాటాలను సలుపుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బికే ముత్యాలప్ప, బలరాముడు,నాగేశ్వరి రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ నాగభూషణ, మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య,శివానంద,శ్రీనివాసులు,జగదీష్,నరసింహులు,హరిప్రసాద్, పెన్షనర్ల సంఘం నాయకులు చలపతి, హబీబుల్లా, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

చేనేతల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య

విశాలాంధ్ర - ధర్మవరం : చేనేతల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షులు పరిశే సుధాకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఐదవ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గారిని అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సూపర్ సిక్స్ అనే పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేనేతలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందరికీ అందించడం జరిగిందని తెలిపారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం తప్పక అధిక మెజార్టీతో గెలుస్తుందని వారు భరోసా ఇచ్చారు.నాయకులు భీమనేని ప్రసాద్ నాయుడు, షీలా మూర్తి, రాళ్లపల్లి షరీఫ్,, గోశాల శ్రీరాములు, మారుతి స్వామి,అంబటి సనత్, బోయ రవిచంద్ర, సోలిగాళ్ళ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వనురులును కాపాడుకోవాలి

విశాలాంధ్ర - ధర్మవరం : ప్రకృతిని మనం కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందని డాక్టర్ బి.సదాశివయ్య తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రకృతి పరిరక్షణ అనే అంశంపై పట్టణంలోని మున్సిపల్ స్కూల్స్, ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులను ఒకచోట చేర్చి, సేవ్ నేచర్ ఇట్ సేవ్స్ అవర్ ఫ్యూచర్ అనే అంశంపై అవగాహన సదస్సులు నిర్వహించారు.అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సదాశివయ్య మాట్లాడుతూ పాములలోని విషపూరిత పాములు విషపూరితము కానీ పాములను గురించి వారు ఉపన్యసించడం జరిగిందని తెలిపారు. అనంతపురం ఏజీ అనిల్ కుమార్ రెడ్డి మొక్కలు పెంచడం వల్ల వాటి ఉపయోగం నువ్వు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. తదుపరి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరి దేవి గోపాల్ నాయకులు పాల్గొని పిల్లలలో ఉత్సాహం మేల్కొల్పడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి పాఠశాల హెడ్మాస్టర్ మేరీ వర కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. డీసీబీసీ గౌరవ అధ్యక్షులు గోరకాతి పెద్దారెడ్డి మాట్లాడుతూ మనిషికి కావలసిన ఆక్సిజన్ అందించే చెట్లను నాటడం వలన వాటిని సంరక్షించడం వలన కలిగే ఉపయోగాలను తెలపడం జరిగిందని తెలిపారు. డీసీబీసీ సంస్థ అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ పెద్దలు చెప్పిన ప్రతి మాటను విద్యార్థులు తూచా తప్పకుండా పాటించినప్పుడే, తదుపరి విజయము అనుకున్న లక్ష్యము నెరవేరుతుందని తెలిపారు. అనంతరం ఈ సదస్సుకు విచ్చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు బీసీ బీసీ సభ్యులు కు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

మాజీ జడ్పిటీసీ ఆదినారాయణ రెడ్డి మృతి

విశాలాంధ్ర - లేపాక్షి : టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన సీనియర్ నాయకుడు మాజీ జడ్పిటీసీ సభ్యుడు ఆర్.ఆదినారాయణరెడ్డి (68) అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందారు. ఇతను కొంత కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతు బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందాడు. ఇతనికి భార్యతో పాటు కుమారుడు,కుమార్తెఉన్నారు. టీడీపీ ఆవిర్భావంలో నందమూరి తారక రామారావు నందమూరి హరికృష్ణ నందమూరి బాలకృష్ణ లతో ప్రత్యేక అనుబంధాలు ఉన్నాయి.ఎన్టీఆర్ హయాంలో సర్పంచిగా ఉంటూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు మంచి గుర్తింపు రాజ్ ఉమ్మడి కల్లూరు పంచాయితీకి 1989 నుండి 1994 వరకు పంచాయితీ సర్పంచ్ గా అనంతరం లేపాక్షి మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గా 2014 నుండి 2019 వరకు లేపాక్షి మండలానికి జడ్పిటీసీ సభ్యుడుగా పనిచేసారు. హిందూపురం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌గా కూడా పనిచేసారు. అతని భార్య సౌభాగ్యమ్మ సొంత పంచాయతీ నాయన పల్లి సర్పంచ్ గా పనిచేశారు. ఎన్టీఆర్ హిందూపురం నుండి పోటీ చేసినప్పుడు మండలంలో ఏకైక నాయకునిగా పనిచేయడమే కాకుండా అప్పుడున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశలు చూపి ప్రలోభ పెట్టిన తాను నమ్మిన తెలుగుదేశం సిద్ధాంతానికే పనిచేసిన వ్యక్తిగా ఎప్పుడూ నాయకులు కొనియాడుతుంటారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న నాయకులు అక్కడికి చేరుకుని సంతాపం వ్యక్తం చేసారు..

తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సవితమ్మ పాత్రికేయులతో మాట్లాడుతు బుధవారం తాడేపల్లిగూడెంలో జరిగిన టీడీపీ జనసేన సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి ఏపీకి ఎంతో కీలకం.టీడీపీ జనసేన చేతులు కలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం,అధికారం కోసం కాదు 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపాం.ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇది.రాష్ట్ర పునర్ని ర్మాణానికి ప్రజలు చేతులు కలపాల జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారన్నారు.ప్రజల ప్రయోజనాల కోసం సూపర్ 6ని ప్రవేశపెట్టాం రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దగ్గర ఉందని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ప్రభుత్వం ఏర్పడడం ఖాయం అని తెలిపారు. ఆమెతో పాటుగా తెదేపా నాయకులు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై

విశాలాంధ్ర - ఎన్‌పికుంట : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో గురువారం నూతన ఎస్సై కె శ్రీధర్ బాధ్యతలు స్వీకరించారు. కే శ్రీధర్ సికె పల్లి నుంచి నంబుల పూలకుంటకు రావడం జరిగిందన్నారు.

మండల వ్యాప్తంగా అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు.

పిల్లలను బడిలో చేర్పించుట మా లక్ష్యం

విశాలాంధ్ర - ధర్మవరం : అనాథలతోపాటు బడి మానేసిన పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడమే మా లక్ష్యము అని జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్,బాలల సంరక్షణ అధికారులు మురళీధర్, నాగలక్ష్మి,, సిడిపిఓ లక్ష్మి, మహిళా సంరక్షణ కార్యదర్శి ఉష పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణములోని లక్ష్మీ చెన్నకేశవపురం, మహాత్మా గాంధీ కాలనీలలో అధికారులు పర్యటించి, బడి మానేసిన పిల్లలు, భిక్షాటన చేస్తున్న పిల్లలు,వలసలకు వెళుతూ పిల్లలను నిర్లక్ష్యానికి గురి చేస్తున్న వారి కుటుంబ సభ్యులతో సచివాలయంలో సమావేశం లో నిర్వహించారు. తదుపరి అర్హత కలిగిన అమ్మాయిలను గుర్తించి అనంత పురం బాల సదస్సుకు పంపించారు. కుటుంబ ఆర్థిక స్థితిగతులు సరిగ్గా లేని చిన్నారులను తిరిగి పాఠశాలలో చేర్పించేలా చర్యలు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ ఆనందు, వాలంటరీలు, అంగన్వాడి టీచర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మానవాభివృద్ధికి విజ్ఞాన శాస్త్రం ఎంతగానో దోహదపడుతుంది

విశాలాంధ్ర-ధర్మవరం:మానవాభి వృద్ధికి విజ్ఞాన శాస్త్రం ఎంతగానో దోహదపడుతుందని,ఎంతోమంది శాస్త్రజ్ఞులు కృషి చేశారని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జేవి సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్లో నిర్వహించిన జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు, సైన్స్ డే కు వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సైన్స్ డే లో విద్యార్థులందరూ వైజ్ఞానిక ప్రదర్శనల యొక్క నమూనాలను వారు తిలకించారు.అనంతరం ప్రతిభ ఘనపరిచిన ప్రదర్శన వాటికి బహుమతులు కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనుప్ ,ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు సూపర్ సిక్స్ పథకం ప్రజల్లోకి పరిటాల శ్రీరామ్ సతీమణి జ్ఞాన

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గంలో టిడిపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీ అఖండ మెజారిటీతో గెలవడానికి ఇప్పటికే పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ హెూరాహెూరీగా తమ ప్రచారాలను కొనసాగించారు. తదుపరి టిడిపిని మరింత బలోపేతం చేయడానికి పరిటాల శ్రీరామ్ సతీమణి జ్ఞాన కూడా ప్రచారంలోకి తొలి రోజున ధర్మవరంలో అడుగు పెట్టారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఏటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ప్రతినెల 1500 రూపాయల ఆర్థిక సహాయం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మకు వందనం వంటి పథకాలను పంపిణీ చేస్తామని వారు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, మహిళ నాయకురాలు కార్యకర్తలు, వార్డు ఇన్చార్జులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాసవి మాతకు పాలాభిషేకం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మూలవిరాటును ప్రతిష్ఠించి 22 సంవత్సరాలు అయిన శుభ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కలవల మురళీధర్ తో పాటు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులచే వాసవి మాతకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం కలవల మురళీధర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం వాసవి మాత ను నమ్ముకున్న వారికి కష్టాలు తొలగి, సుఖవంతమైన జీవితంలో లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థలు, వందలాదిమంది ఆర్యవైశ్య కుల బాంధవులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 01, మార్చి 2024

అవినీతి రహిత పాలన అందించడమే జగనన్న అజెండా

అన్ని వర్గాలకు సముచిత న్యాయం..

ఉషశ్రీ చరణ్ రెడ్డికి ఉప సర్పంచ్ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం

విశాలాంధ్ర -గోరంట్ల: రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అవినీతి రహిత పాలన అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అజెండాగా పెట్టుకుని గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని రాష్ట్ర మంత్రి ఉషాశ్రీ భర్త చరణ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వీధి, బ్రాహ్మణ వీధి, రెడ్డి వారి వీధి, పాత సంత మార్కెట్ వీధి, బస్టాండ్ ప్రాంతం, సాధిక్ లాడ్జ్ వెనుక ప్రాంతాలలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రాజారెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి గజమాలతో ఘనంగా సత్కరించారు. అలాగే పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బార్, అన్నపూర్ణ హోటల్ ఆదినారాయణ లో పూలమాలలు శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా వాడవాడలా ఉషశ్రీ చరణ్ రెడ్డికి మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు యధావిధిగా అన్ని వర్గాల ప్రజలకు కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా అందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాల్సి ఉందని ప్రతి ఒక్కరూ ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ కోరారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్ని వర్గాలకు సమస్యలను పరిష్కరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలు కనుగుణంగా సంక్షేమ ఫలాలు అందించడం లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగే నాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, సింగిల్ విండో అధ్యక్షులు శివశంకర్ రెడ్డి,గంపల రమణా రెడ్డి ,జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి,వైస్ ఎంపీపీ నాగభూషణ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రఘురాంరెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రొద్దిన్ ,పద్మనాభరెడ్డి, రవీందర్ రెడ్డి , మదన్ మోహన్ రెడ్డి శ్రీకాంత్, చందు వార్డు సభ్యులు రంగారెడ్డి అతావుల్లా, తులసి కుమార్ హిదాయతుల్లా, ఎంపిటిసి సోమశేఖర్, నర్సంపల్లి హరినాథ్ రెడ్డి పీవీ శివారెడ్డి సర్పంచులు ప్రభాకర్ రావు, రామాంజనేయులు, చిన్న గంగప్ప,ప్రమీల ముసలి రెడ్డి, వాసుదేవ నాయక్, శివానంద లక్ష్మిరెడ్డి మల్లికార్జున భాస్కర్ రెడ్డి డ్రైవర్ నాగరాజు, సాయి ఓబుల కుమార్, నాగభూషణ్ రెడ్డి,ముస్తఫా,రవీంద్రా రెడ్డి,మల్లాపల్లి బాబావలి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర – తలుపుల : మార్చి మూడవ తేదీన వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేద్దామని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కార్యకర్తలకు సూచించారు. గురువారం తలుపుల మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమంతో పాటు కదిరి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఆయన చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని నాయకులందరూ కార్యక్రమం విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు సాదత్ అలీ ఖాన్, ఖాద్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, మండల నాయకులు ఎంపీపీ మహమ్మద్ రఫీ నాయక్, వైఎస్ఆర్సిపి జోనల్ అధ్యక్షులు డీకే బాబు, మండల కన్వీనర్ ఫయాజ్ అహ్మద్, జెడ్పిటిసి గిరిధర్ రెడ్డి ,టోపీ రమణ,కొండారెడ్డి, మైనార్టీ నాయకులు సర్వేయర్ సలీం, షేక్షావలి, దివాన్ వలి, పెద్ది నాయుడు, మల్లి నాయుడు, మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా

విశాలాంధ్ర – యాడికి : మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామ సమీపంలో ఉన్న కోన రామలింగేశ్వర స్వామి పుణ్య క్షేత్రంలో బుధవారం జరిగిన ఓ వివాహ మహోత్సవానికి క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి హాజరయ్యారు. వధూవరులైన మనోహర్ సువాసిని లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గండికోట లక్ష్మణ్, రాధాకృష్ణ,మారెన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి కనపరచండి

విశాలాంధ్ర – కొత్తచెరువు : విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి కనపరచాలని ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ రెడ్డి జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు పద్మావతి తెలిపారు. కొత్తచెరువులోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ డే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ ఆవశ్యకతను తెలియజేశారు, సివి రామన్ విజ్ఞాన శాస్త్రానికి చేసిన సేవలకు గాను ఈ రోజును ప్రభుత్వం జాతీయ సైన్స్ డే గా ప్రకటించింది అన్నారు, ప్రతి ఒక్కరూ శాస్త్రజ్ఞులఅడుగుజాడల్లో నడవాలని నూతన ప్రయోగాలకు నాంది పలకాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజ్ఞాన శాస్త్ర విషయాలలో మరింతగా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు విజ్ఞాన శాస్త్ర నమూనాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ రెడ్డి, డీన్ హనుమంతు, ఏవో కేశవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర – తలుపుల : స్థానిక మేజర్ పంచాయతీలో ఉన్న ప్రధాన పాఠశాల నందు క్రాఫ్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణ పదవి విరమణ చెందడంతో ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంతో ఓర్పుతో విధులు నిర్వహించే వారు అని విద్యార్థి విద్యార్థులతో మమేకమై ఉండేవారని ఉపాధ్యాయులు తెలియజేశారు. తలుపుల మండలంలోని దాదాపు 25 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించడంతో ఇతని శిశువులు భారీగా తరలివచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కలిగిన విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, ప్రతి ఒక్క విద్యార్థి చదువు పైన దృష్టి ఉంచాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పూర్వ విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

షఫీ కుటుంబానికి అండగా ఉంటా

విశాలాంధ్ర -కదిరి: అనారోగ్యంతో బాధ పడుతున్న మూడు కుటుంబాలకు అండగా ఉంటానని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి బి భరోస కల్పించారు. నియోజకవర్గ పరిధిలోని నల్లచెరువు మండలం దేవరింటి పల్లి గ్రామానికి చెందిన మూడు కుటుంబాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు షఫీ హాజరత్ కు రూ (10,000),రహీమ్ కు రూ (10000) ఇమామ్ సాబ్ కు రూ (5000) ఆర్థిక సహాయం అందించిన అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎటువంటి ఆపద వచ్చిన అర్ధరాత్రి అయినా తనకు సమాచారం అందివ్వగానే ఎటువంటి సహాయం అయినా అందిస్తానని వారి కుటుంబ సభ్యులకు అభయం ఇచ్చారు.ఆపదలో ఉన్నవారికి సేవ చెయ్యడం నా కర్తవ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మండెం రవికుమార్ రెడ్డి, సి ఈసి సభ్యులు పూల శ్రీనివాస రెడ్డి, వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చీఫ్ సూపరెండెంట్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ల శిక్షణా

విశాలాంధ్ర – అనంతపురం అర్బన్ : పదవతరగతి పరీక్షలపై సమీక్ష సమావేశం అనంతపురంలోని స్థానిక ఎస్ఎస్బిఎన్ కళాశాలలో గురువారం పరీక్షల సహాయ కమీషనర్ గోవింద్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (పాఠశాల విద్య కడప)వై.రాఘవరెడ్డి హాజరై మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి18వ తేదీ నుండి 30వ తేదీ మార్చి వరకు ఉదయం 9:30 నుండి 12 గంటల 45 నిమిషాల వరకు నిర్వహించబడ తాయన్నారు. పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడం అనేది చీఫ్ సూపరెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సామర్థ్యం పై ఆధారపడి ఉంటుందన్నారు.. నియామకం ఉత్తర్వులు పొందిన రోజు నుండి జవాబు పత్రాలను స్పాట్ వాల్యూషన్ కేంద్రానికి ఇతర మెటీరియల్ను డైరెక్ట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ వారికి వంపే పని పూర్తి అయ్యేవరకు చీఫ్ సూపరెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పూర్తి బాధ్యత నిర్వహించాలన్నారు. ఇచ్చిన స్పాట్ వాల్యూషన్ కేంద్రం అడ్రస్కు అదే రోజున పోస్ట్ చేయాలి. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు,చీఫ్ సూపరెండెంట్లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు సాధ్యమైనంత వరకు బైకులపైప్రయాణం చేయకుండా చూసుకోవాలి. ఈ సమావేశంలో అనంతపురం,గుత్తి ఉప విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, శ్రీదేవి, డిసిఈబి పురుషోత్తం బాబు,పరీక్షల విభాగం సూపరెండెంట్ సరళకుమారి తదితరులు పాల్గొన్నారు.

బిఎంఎస్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా గిరిజ ఎన్నిక

విశాలాంధ్ర – కణేకల్లు : కనేకల్ మండలంలోని మీనహళ్లి గ్రామ అంగన్వాడీ కార్యకర్త కె.వి గిరిజకు బి.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి వరించింది. విశాఖపట్నంలో ఈనెల 24,25 తేదీలలో భారతీయ మజ్దూర్ ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు 200 మంది సంఘ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ మహాసభలకు జాతీయ అధ్యక్షులు హిరణ్మయ పాండ్యా, ఉపాధ్యక్షులు ఎం. జగదీశ్వరరావు, జోన్ సంఘటన కార్యదర్శి దొరై రాజు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఆశ మూల్ పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఆశ ,అంగన్వాడి, పోస్టల్, రైల్వే, బిఎస్ఎన్ఎల్, భవన నిర్మాణ మరియు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు 200 పాల్గొన్నారు. బి.ఎం.ఎస్ గత 20 సంవత్సరములుగా దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా ప్రభుత్వం చే గుర్తించబడి అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓలో భారత కార్మిక వర్గం తరపున ప్రతినిధిగా పాల్గొంటుందని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయిలో ప్రస్తుతము ఉన్న రెండు ఫెడరేషన్లకు సమాంతరంగా బి.ఎం.ఎస్.ఆధ్వర్యంలో మూడవ ప్రపంచ ఫెడరేషన్ నిర్మాణం కాబోతుందని చెప్పారు. రాష్ట్రంలో స్కీం కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న నిర్మాణరంగ కార్మికుల సెస్సు 775 కోట్లు వెంటనే నిర్మాణరంగ కార్మికుల వెల్ఫేర్ బోర్డుకు జమ చేయాలని, రాష్ట్రంలో అన్ని రకాల కార్మికుల యొక్క వెల్ఫేర్ బోర్డులను ఏర్పాటుచేసి వాటిలో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని సమావేశాల్లో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లాకు చెందిన ఎం.వి.ఎస్.నాయుడు, ప్రధాన కార్యదర్శి విజయవాడకు చెందిన తంగిరాల రఘురాం అధ్యక్షుని గాను మరొక 11 మందితో కూడినటువంటి నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా కేవీ గిరిజ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఇచ్చినందుకు ప్రధాన కార్యదర్శి ఎంవీఎస్ నాయుడుకి ధన్యవాదాలు తెలియజేస్తూ, నాకు ఇచ్చిన ఈ బాధ్యతకు పూర్తి న్యాయం చేస్తానని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో ప్రధాన కార్యదర్శి మన నాయకురాలు కు, మన మండలం నుండి ఎన్నికైనందుకు ఆమెకు, ఐసిడిసి ప్రాజెక్టు మేనేజర్ యల్లమ్మ, సిబ్బంది తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంకి వెళ్ళిన ముఖ్య నాయకులు మరియమ్మ, సుభాషిని, అనురాధ, గిరిజ, గీతా, పద్మావతి, శకుంతల, వసంత, హెచ్ పార్వతి, పార్వతి, తదితర ముఖ్య నాయకులకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర -ఎన్‌పికుంట : వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి మార్చి 3 న ఆదివారం విచ్చేయనున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేద్దామని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కార్యకర్తలకు సూచించారు. గురువారం ఎన్.పి కుంట మండల కేంద్రంలోని శివాలయం కమ్యూనిటీ భవనంలో మండల వైసీపీ నాయకులతో సమీక్ష సమావేశం కన్వీనర్ కొత్త రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన బి ఎస్ మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమంతో పాటు కదిరి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఆయన చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. మండలంలోని నాయకులందరూ కార్యక్రమం విజయ వంతం చేయడానికి,ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు వజ్ర భాస్కర్ రెడ్డి, సాదత్ అలీ ఖాన్ , మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, స్థానిక సర్పంచ్ అంజినమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బాలక్రిష్ణ నాయుడు, రామచంద్రారెడ్డి, ఎంపిటిసి సభ్యులు తిమ్మారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి,ఉపసర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, సర్పంచులు విష్ణుమూర్తి, వాటర్ షెడ్ చైర్మన్లు ఓబులరెడ్డి, క్రిష్టారెడ్డి, మాజీ మండల కన్వీనర్ బాబఫక్రుద్దీన్,బిసి సెల్ కన్వీనర్ ఆదెప్పనాయుడు, గ్రామకన్వీనర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి సోమిరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, ఏపీఓ చంద్రశేఖర్, ఇంచార్జి ఏపీఎం రమనప్ప, నాయకులు తిరుమలనాయుడు, శ్రీరాములు, సత్యనారాయణరాజు, రఘు, కేశవ, భాస్కర్, రామచంద్ర, అనిల్ నాయుడు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్ ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి గొర్రెల పెంపకం క్షేత్రం వరకు ఇటీవల ప్రభుత్వము నూతన రహదారిని నిర్మించారు. ఈ రహదారికి గ్లోబల్ జెన్ పాఠశాలకు ఎదురుగా స్పీడ్ బ్రేకర్ నిర్మించారు వాటికి తెల్లటి జీబ్రాకాస్ గుర్తులు వేయకపోవడంతో వాహనదారులు వేగంతో వచ్చి బ్రేకులు వేసుకుని బండి గ్రిప్ దొరకక పడిపోయి కొంతమంది గాయపడుతున్నారు అలాగే వేగమును నియంత్రించ లేక చాలామంది పడి గాయాల పాలవుతున్నారు గురువారం పట్టణంలో నుంచి సిఫారం వెళుతున్న తిప్పన ఇస్లాపురం గ్రామానికి చెందిన వ్యక్తి కూడా మొబైల్లో పడి తీవ్ర గాయాలయ్యా యి అతనిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు ఈ స్పీడ్ బ్రేకర్ దగ్గర రహదారులు భవనాలు అధికారులు వెంటనే తెల్లటి జీబ్రా క్రాసింగ్ గుర్తులు వేయకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలుపుతున్నారు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర – పెనుకొండ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పెనుకొండ మండల అధ్యక్షులు గోపాల్ అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యల పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని కనుబరుస్తోందని, అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి జిపిఎస్ ని ప్రవేశపెట్టి ఉపాధ్యాయ ఉద్యోగులను మరోసారి మోసగించిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు కాలం పూర్తి అవుతున్నప్పటికీ నేటికీ ఉపాధ్యాయ ఉద్యోగుల సంబంధించిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించకపోగా కొత్త సమస్యల సృష్టిస్తోందని 11వ పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని, 30% మధ్యంతర భృతిని ప్రకటించాలని పెండింగ్లో ఉన్న డీఎలు తక్షణమే విడుదల చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, టీచర్ల నియామకంలో మళ్లీ ప్రవేశపెట్టిన అప్రెంటిస్ విధానం రద్దుచేసి రెగ్యులర్ స్కేల్ లో వారిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ ల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.జీవో నెంబర్.117 ను రద్దు చేయాలని తరగతుల విలీనం తక్షణమే రద్దు చేసి ఉపాధ్యాయ పోస్టులను పునరుద్ధరణ చేయాలని ,సిపిఎస్ వారి డీఎల మొత్తాలను 90% క్యాష్ రూపంలో తక్షణమే చెల్లించాలని, అనంతరం డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడమైనది.

భద్రకాళీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

భద్రకాళీ సమేత వీరభద్రస్వామి రథోత్సవం

విశాలాంధ్ర-లేపాక్షి : మండలం పరిధిలోని కల్లూరు గ్రామంలో వెలిసిన వీరభద్రస్వామి పూర్వ దేవాలయంలో గురువారం ఉదయం భద్రకాళీ అమ్మవారి విగ్రహంను అత్యంత వైభవంగా ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా భద్రకాళీ సమేత వీరభద్రస్వామి రథోత్సవంను ఊరేగింపు చేసారు. అనంతరం బ్రాహ్మి ముహూర్తమున భద్రకాళీ అమ్మవారి నేత్రోన్మీలనం ప్రాణప్రతిష్ట నిరీక్షణ ఆరాధన గణపతి హెూమంను ఘనంగా నిర్వహించారు. అదేవిదంగా శుభ మేష లగ్నమున అమ్మవారికి మహా కుంభాభిషేకము,అలంకారము,మహామంగళారతి,తీర్థప్రసాద వినియోగంను అందజేసారు. అనంతరం భక్తులు,ప్రజలకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆదినారాయణరావు, ప్రభాకర్రావు, రాఘవేంద్రరావు, హనుమంతరావు, కరణం మల్లికార్జునరావు, గ్రామ పెద్దలు శ్రీనివాసమూర్తి, ప్రకాష్, నంజుండరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మైదుగోళంలో సైన్సు డే

విశాలాంధ్ర-లేపాక్షి : మండలంలోని మైదుగోళం ప్రాథమికోన్నత పాఠశాల నందు గురువారం ఉదయం సైన్సు డేను నిర్వహించారు. విద్యార్థులు సైన్సు ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శన చేయడం జరిగింది. సందర్భంగా సైన్సు యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగింది. పరిశోధన పట్ల మక్కువ కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు క్షీరలింగేశ్వర,ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ. రామచంద్ర, మురళీ, సతీష్, సత్యవతి, పాఠశాల కమిటి సభ్యులు పాల్గొన్నారు..

కందికుంట ను అఖండ మెజారిటీ తో గెలిపించండి

విశాలాంధ్ర-కదిరి : ప్రజా నాయకుడు టీడీపీ అభ్యర్థి కందికుంట ప్రసాద్ ను అఖండ మెజారిటీ తో గెలిపించాలని సతీమణి కందికుంట యశోదమ్మ పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వార్డులోని ప్రతి గడప గడపకు వెళ్లి బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కర పత్రాలను అందచేస్తూ రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమితో రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రజల జీవితంలో వెలుగులు నింపడానికి టిడిపి జనసేన ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లో సూపర్ సిక్స్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు.పేద,బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరగాలన్నా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ మరో మారు అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు సైనికుడిలా పని చెయ్యాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, పర్వీన్ బాను, కౌన్సిలర్లు సావిత్రమ్మ, గంగ రత్నమ్మ, సుశీల,ఉమాదేవి పాల్గొన్నారు.

దేవత విగ్రహానికి రూ 35,000 వితరణ

విశాలాంధ్ర – చిలమత్తూర్ రూరల్ : మండల పరిధిలోని కోడూరు పంచాయతీ కని శెట్టిపల్లి గ్రామంలో సప్పలమ్మ దేవత విగ్రహానికి కోడూరు సింగల్ విండో అధ్యక్షుడు హనుమంత రెడ్డి రూ.35000 వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా ఆలయ నిర్మాణం చేస్తుండడంతో నావంతుగా సహాయ సహకారాలు అందించామని ఆయన తెలిపారు.